**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24.08.2019.**

# రిసెప్షన్ సిబ్బందికి ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం

ది.24.08.2019న విజయవాడ, పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ నందు అన్ని పోలీస్‌స్టేషన్‌లలో పనిచేయుచున్న 43 మంది రిసెప్షన్ హోమ్‌గార్డులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అడ్మిన్ డి.సి.పి ప్రిన్సిఫల్ సి.టి.సి శ్రీ కోటేశ్వరరావు గారు అధ్యక్షతన వహించచగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విజయవాడ నగర పోలీస్ కమీషన్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు హాజరైనారు. ఈ సందర్భంగా కమీషనర్ గారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లకు వచ్చే ప్రతి ఫిర్యాదును చెప్పిన విషయాలు ఓపికగా వినాలని, నవ్వుతూ, మర్యాదగా సంబోదించాలని, ప్రతి ఫిర్యాదుపై తీసుకున్న చర్యలు ఫిర్యాదుదారునికి సమాచారం ఇవ్వవలెనని, ప్రతి ఫిర్యాదుకు వ్రాతపూర్వకమైన రశీదు ఇవ్వవలెనని సూచించారు. రిసెప్షన్ సిబ్బంది చట్టాలపై తగు అవగాహన పెంచుకోవాలని, Citizen ను customerగా భావించి భాద్యతాయుతమైన సేవలు అందించాలని సూచించారు. అందరికి సత్వర న్యామం జరిగేలా "Citizen as customer" పేరుమీద ఒక రోజు వర్క్‌షాపుని ప్రతి పోలీస్ కానిస్టేబుల్ నుండి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి వరకు ప్రతి ఆదివారం 50 మంది చొప్పున విజయవాడ నగరంలోని సిబ్బంది అందరికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో office faculty from siddhartha Hotel Management and Catering Technology శ్రీ కె.మహేష్ గారు మాట్లాడుతూ ఫిర్యాదును ఎలా తీసుకోవాలి అనే విషయం పై సిబ్బందికి అవగాహన కల్పించినారు. Child line-1098 జిల్లా కో ఆర్డినేటర్ శ్రీ అరవ రమేష్ గారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు పచ్చిన పిల్లలు, మహిళలు మరియు వృద్దుల పట్ల వ్యవహరించవలసిన పద్దతులు, రిస్కూ హోమ్ యెక్క ఫోన్ నెంబర్ల గురించి వివరించినారు. రిటైర్ ఎస్.ఐ శ్రీ జె.దుర్గారావు మాట్లాడుతూ రిసెప్షన్‌లో పని చేసే సిబ్బంది వ్యవహరిచ వలసిన తీరు మరియు నిర్వహించ వలసిన రికార్డ్సు గురించి వివరించినారు. Secretary to GM of Gate way hotel శ్రీమతి రాధిక గారు మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే మహిళా ఫిర్యాదిదారులపట్ల వ్యవహరించవలసిన తీరు, వారికి కల్పించ వలసిన మౌలక సదుపాయాలు గురించి వివరించినారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి-2 శ్రీ విజయరావు ఐపిఎస్ గారు మరియు ఇతర ఏ.సి.పిలు హాజరైనారు. ఈ కార్యక్రమం సి.టి.సి ఏసిపి శ్రీ ఎమ్.రమేష్ గారు పర్యవేక్షించినారు, ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో పలు అంశములు ఉపయోగకరంగా ఉన్నాయని ఈ ట్రైనింగ్‌కు హాజరైన రిసెప్షన్ సిబ్బంది హర్షం వ్యక్తంచేసినారు.

-- xx --